

# బంగారుబొమ్మ

**బంగారు బొమ్మ!** బంగారు బొమ్మే అచ్చంగా. బురదలో తామరపువ్వులాగా, మంటిలో మాణిక్యంలాగా ముద్దుకు వాచిపోయే ముత్తు సామి ఇంట ఈ పాప బంగారు బొమ్మలా పుట్టింది. నిజంగా ఆ ఇంట పుట్టవలసిందికాదు. సృష్టికర్త పొరపాటుగా ఈ పాపను ముత్తు సామి కూతురుగా పుట్టించాడేమో!

ఇంతకుముందు పిల్లలెందరున్నా, మళ్లీ ఒక పాప పుట్టిందంటే ఆతల్లి కళ్లు కొత్త సంతోషంతో మిలమిల లాడతాయి. కొత్తగా పుట్టిన పాప, తనకంటే ముందు పుట్టినవాళ్ల కన్నా అందచందాలతో మిన్నగా ఉంటే ఆ కన్నతల్లి ఆనందంతో మైమరిచిపోతుందని వేరే అనుకోవాలా? అందుకే పెద్దలంటారు— అన్ని సంపదలకన్నా కడుపుపంట గొప్పదని.

ముత్తుసామి ఒక గొప్ప ధనికుడైన వర్తకుడి కారు డ్రైవరు. ఈ పాప పుట్టే సరికే నలుగురు బిడ్డల తండ్రి. పెద్దపిల్ల పదకొండేళ్లది. ఉచిత పాఠశాలలో ఆయిదవ తరగతి చదువుతూంది. రెండవ పిల్ల తొమ్మిదేళ్లది. ఆ స్కూల్లోనే నాలుగవ తరగతి

**మనిషిని క్షోభపెట్టేది మనసే. లేనిపోనివి ఆలోచించుకుని, ద్వేషం పెంపొందించుకోవటం బలహీనత. ఊహ వాస్తవంలో నిరాశ్రయమై, వాస్తవం దూరమైతే మనసు విహరించే ఉద్యానాలు మాయమై జీవితం మోడువారి నట్లనిపిస్తుంది.**

# బంగారు బొమ్మ

తమిళ మూలం:

## సరసన్

అనువాదం:

## యామిజాల పద్మనాభస్వామి

చదువుతూంది. తరువాతి సంతతి కవల పిల్లలు— ఒక మగ బిడ్డడు, ఒక ఆడబిడ్డ. వాళ్ళిద్దరూ అక్కలతోపాటు ఆ స్కూల్లోనే రెండవ తరగతి చదువుతున్నారు.

పెద్దపిల్ల రూపానికి మసిబొగ్గు. పేరుకు సరస్వతేగాని, మతి మతిలేని మంటిముద్ద. దుకాణానికి వెళ్ళి సామానుకొని, చిల్లర అడగకుండానే వచ్చేస్తూ ఉంటుంది. సామానంతా ఉందోలేదో చూసుకోదు. రెండవ పిల్ల పేరుకు లక్ష్మి. కళ్యాణగంప. వీధిలోకి వెళ్ళి వచ్చిందంటే [illegible] తంటాలూ తీసుకొనిరాని రోజులేదు. ఆ బుద్ధికి తగిన రూపం. లొత్త చెవి. తల్లితండ్రులు ముచ్చటగా పెట్టుకున్న పేర్లు ఇరుగు పొరుగువాళ్ళ ధర్మమా అని అమాంతం మారిపోయాయి. సరస్వతి మసిబొగ్గు. లక్ష్మి కళ్యాణగంప. తల్లిదండ్రులు కూడా ఒక్కొక్కప్పుడు అలాగే పిలుస్తూ ఉంటారు. ఆ అక్కచెల్లెళ్ళు ఒక్కొక్క సారి తమ పనులకు అమ్మా నాన్నలదగ్గర చెంపపెట్లూ, చివాట్లూ తప్పనిసరిగా పుచ్చుకుంటూ ఉంటారు. ఇక కవల పిల్లలు దేనిలోనూ అక్కలను తీసిపోరు సరిగదా, కాస్త పైమెట్టే అని చెప్పాలి.

ముత్తుసామి సరస్వతి పుట్టేటప్పటికి ఆ వర్తకుని వద్ద తోటమాలిగా పని చేస్తున్నాడు. వర్తకుని డ్రైవర్ శంకరన్ నాయర్ చాలా మంచివాడు. తీరికవేళల్లో ముత్తుసామికి కారు నడపడం నేర్పేవాడు. అలా ఒక ఏడాది కాగానే ముత్తుసామికి డ్రైవర్ లైసెన్సుకూడా వచ్చింది. ఉన్నట్టుండి ఒకనాడు నాయర్ సొంతఊరు తిరువూరు వెళ్ళవలసి వచ్చింది. ఆసమయంలో ముత్తుసామే యజమాని కారు నడపవలసి వచ్చింది. నాలుగు రోజులయ్యాక తిరువూరు నుంచి తంతి వచ్చింది—శంకరన్ నాయర్ హఠాత్తుగా గుండె ఆగి చనిపోయాడని. అనుకోకుండా ముత్తుసామి యజమాని కారుకు డ్రైవరుగా మారిపోయాడు. తోటమాలిగా ఉన్నప్పుడు ముత్తుసామి జీతం ఇరవై రూపాయలు. డ్రైవరు కాగానే ముప్పై రూపాయలయింది. తరువాత సంసారం పెరుగుతూంటే జీతం కూడా పెరుగుతూ వచ్చింది. బంగారుబొమ్మ పుట్టిన నాటికి ముత్తుసామి అరవై రూపాయల జీతగాడయాడు.

అనాకారి, కళ్యాణగంప, అల్లరిబొమ్మలు— నలుగురు పిల్లలు, ముక్కుతూ మూలుగుతూ ఉన్న వయసుకు మళ్ళిన తండ్రి, అనాథ మేనత్త, తాను, భార్య. తలమునకగా ఉన్న పేదరికం. ఇలాంటి అవస్థలో, ఆ మద్రాసు మహానగరంలో, అరవై రూపాయల జీతంతో ముత్తుసామి కులాసాగా కాలక్షేపం చెయ్యడం మాటలా? ఆ ముసలి తండ్రీ, దిక్కుమాలిన మేనత్తా ముత్తుసామి కంఠానికి గుదిబండ లయారు. భరించరాని పేదరికంతో కుంగిపోతున్న ముత్తుసామి ఈ ముసలివాళ్ళ చీకాకులకూ, చీదరింపులకూ మరీ కుంగిపోయి, ప్రేమా, సహనమూ చంపుకొని మొండివాడై పోయాడు. కాకపోతే, "ఏమయ్యా, ఇంకా నీకు మూడలేదా? ఈ భూమ్మీద ఎన్నాళ్ళుండడానికి అక్కడ పట్టా పుచ్చుకొని వచ్చావు?" అని కన్న తండ్రిని అంటాడా?

"వెనక జన్మలో నీకు నేను ఏవిధంగా ఋణపడి ఉన్నానో, తీరికగా కూర్చుని తీర్చుకుంటున్నావే" అని మేనత్తను కసిగా అంటూ ఉంటాడు.

కొడుకు అంటూఉండే సాధింపుమాటలు పడలేక ఆ ముసలాడు ఒకనాటి అర్ధరాత్రివేళ పెరట్లో ఉన్న నూతిలో పడి చావాలనుకొని, ఉరికేశాడు. అదృష్టవశాత్తు ఆ నూతిలో మోకాలిబంటి నీళ్ళే ఉన్నాయి. చప్పుడువిని, ముత్తుసామి చప్పున వెళ్ళి నూతిలో దుమికి, తండ్రిని గట్టెక్కించాడు.

"ఏం పనిచేశావు, నాయనా!" అని కంటనీరు పెట్టుకున్నాడు. ముసలాడు గడగడ వణికిపోతున్నాడు.

'నేనే సాధింపుమాటలు పడలేక ఇలా చేసి ఉంటాడు' అని అనుకుని, ముత్తుసామి లోలోన చాలా బాధపడ్డాడు. ఇంతకూ చావాలను కున్న ముసలాడు చావలేదు.

చావూ, బతుకూ మనిషి చేతుల్లో ఉంటే ఇంకేం కావాలి?

మర్నాటినుంచి మళ్ళీ మామూలే— ముసలాడు దేనికో సణుగుతూ ఉండడం, కొడుకు గొణగొణ లాడుతూ "ఇంకా నీకు కాలం, కర్మం కలిసిరాలేదా?" అని అంటూ ఉండడం. విక్రమార్కునికథల్లో బేతాళుడులాగా తండ్రి మీది ప్రేమ ఆ వెంటనే చెట్టెక్కిపోయేది. ఆమూల ఒకరు, ఈ మూల ఒకరు ఆ అన్నా, చెల్లెలూ ముఖాలు ముడుచుకుని కూర్చుంటూ కాలం గడుపుతున్నారు. 'చావాలన్నా చావు రాదు; రాదనుకుంటే రాక మానదు. దేనికీ మనం కర్తలం కాము'— అని వాళ్ళకు తెలుసు మరి.

* * *

కవల పిల్లలు పుట్టి ఆరేళ్ళయింది. మరి సంతతి కలగలేదు. భరించరాని పేదరికంలో భగవంతుని దయవల్ల అదొక్కటే ముత్తుసామికీ, కమలవేణికీ ఒక రకమైన ఉత్సాహరేఖ, ఆనందజ్యోత్స్న.

ఈ స్వల్పసంతోషం కూడా లేకుండా పోయే సంఘటన ఏర్పడింది. ఆరాత్రి ఎనిమిది గంటలకు ఇంటికి వచ్చాడు ముత్తుసామి. భార్యను చూసి గతుక్కుమని, నోరప్పళించి చూస్తూ నిల్చున్నాడు. తల పట్టుకుని వాంతి చేసుకుంటూంది కమలవేణి.

మేనత్త మెల్లిగా వచ్చి, "ఒరే, ముత్తూ! కమల నీళ్ళోసుకుని మూణ్ణెల్లయింది. పొద్దుటి నుంచి వాంతులు వెళ్తున్నాయి. అంతే. మరేం కాదురా!" అన్నది. ఆమాట ముత్తుసామి చెవుల్లో శూలంపోటులాగా తగిలింది. కమలవేణికి మాత్రం సంతోషమా?

"ఈ ఉన్నవాళ్ళకే పుడిసెడు గంజి పొయ్యడానికి కాకుండా ఉండగా, మళ్ళీ ఇంకోటిలేదని ఎవరేడిశారు! మాకే పరీక్ష ఎందుకు పెడుతున్నాడో భగవంతుడు" అని కమలవేణి మొత్తుకున్నాది. క్షణంలో ఒక దుర్బుద్ధి పుట్టింది. కాని అంతలోనే మనస్సు మార్చుకుంది. 'ఏమిటీ వెధవ ఆలోచన! నారుపోసిన వాడు నీరుపోయడా?' అని సమాధాన పరుచుకుంది.

ఆరేళ్ళు గడిచాక మళ్ళీ కమలవేణి తల్లి అయింది. ఆసుపత్రిలో సుఖప్రసవంగా ఆడబిడ్డ పుట్టింది. ఆ పురిటికందును చూసి, 'ఈ బిడ్డ నా బిడ్డేనా?' అని సందేహించింది. ఆసుపత్రిలో ఉన్న వాళ్ళందరూ ఆ పాపను చూసి ఆశ్చర్యపోయారు.

"బంగారు బొమ్మ! బంగారు బొమ్మే అచ్చంగా!" అన్నారు.

కమలవేణి తన పాపాయిని, అందాల బరిణెను చూసి, కుటుంబకష్టమంతా మరిచిపోయింది. అనాకారి, అల్లరి చిల్లర పిల్లలను కన్న తల్లికి ఇలాంటి బంగారు బొమ్మను కనేభాగ్యం కలగడం పేదవాడికి పెన్నిధి దొరికినట్టుగా ఆనందకరమయింది.

ఆసుపత్రి పెద్ద డాక్టరు కూడా వచ్చి ఆ పాపను చూసి "చాలా అదృష్టమే. ఓ! ఒక బీద డ్రైవరు భార్య, ఈ పిల్లతల్లి" అంటూ వెళ్ళిపోయాడు.

ఈ ఉత్సవం చూచి ముత్తుసామి భ్రమ పడ్డాడు. 'ఇంకెవరి బిడ్డగాని మారి పోయిందా? సాధారణంగా ఆసుపత్రులలో ఇలాంటి మార్పులు అప్పుడప్పుడు జరుగుతూ ఉంటాయని వింటూంటాము. అలాగే అయిందేమో?' అనుకున్నాడు. పెద్ద పిల్లలందరూ తమ చెల్లాయిని చూసి మురిసిపోయారు. ఈ పాప అందచందాలు ఇంట్లో వాళ్ళ మనస్సు మురి పించాయి. చూసేవాళ్ళ మనసులను మురి పించాయి.

బంగారు బొమ్మ పుట్టి ఒక నెల అయింది. ఆనాడు ముత్తుసామి కాళ్ళీడ్చుకుంటూ దిగాలుగా కొంపకు చేరాడు.

కమలవేణి భర్తను చూసి "ఏం, మామా, అలా ఉన్నావు?" అన్నది.

"ఏం చెప్పమంటావు? కర్మ! కారు డ్రైవర్పు కాస్తా పోయింది.


"ఏమిటేమిటి? ఏమంటావు? కారు డ్రైవర్పు పోయిందా? ఎందువల్ల?"

"ఒక ధనవంతుని ఇంటిముందు నుంచి వెళ్తూ ఉండగా, ఆ ఇంటాయన కుక్క కారు కిందపడి చచ్చిపోయింది. అజాగ్రత్తగా కారు తోలానని, ఆ యజమాని డ్రైవర్పు తీయించే శాడు."

"అయ్యో, దేవుడా! ఇక మన బతుకు మంటిలో కలిసినట్టేనా?"

చేతిలో ఉన్న బంగారు బొమ్మ చిరునవ్వు నవ్వింది. ఆ నవ్వుతో ఆ పసిపాప చెక్కిళ్ళు మిల మిలలాడాయి. తల్లి బరువైన కళ్ళతో పాపను చూసింది.

కొడుకు మాటలు వింటున్న ముసలాడు "ఆఁ సరే! పెద్దపిల్ల సరస్వతి పుట్టగానే తోటమాలి పనినుంచి డ్రైవరుగా మారావు. రెండవది లక్ష్మిపుట్టగానే నీ జీతం ముప్పై నుంచి పైకి పెరిగింది. కవల పిల్లలు పుట్టాక ఏడాదికేడాదికీ ఎక్కువై, అరవై చేరింది. ఈ బంగారు బొమ్మపుట్టి నెల తిరిగేసరికి నీ ఉద్యోగం ఊడిపోయింది. ఇందరి నోళ్ళ లోనూ మన్ను పడింది" అని గొణుక్కోవడం ముత్తుసామికి అక్షరం తప్పకుండా వినిపించింది. తండ్రి మాటలన్నీ నిజమే అనే భావం ముత్తు సామికి కూడా కలిగింది. బంగారు బొమ్మను ద్వేషంగా చూసి, లోపలికి వెళ్ళిపోయాడు. కన్నతల్లి కమలవేణికి కూడా బంగారు బొమ్మ మీద ప్రేమ పోవడం సరేకదా, అదో విధమైన ద్వేషభావం కలిగింది. మిగతా పిల్లలు, అవలక్షణంగా ఉన్నా అదృష్టానికి లోపంలేదని పించుకున్నారు. ఈ పాప, బంగారు బొమ్మే అనిపించుకున్నా ఇంట్లో అందరినోట్లో మన్ను కొట్టిందనిపించుకున్నది.



"పెద్దవుతే మన అబ్బాయి మంత్రి అవుతాడంటే"

"ఎలా కనుక్కున్నావ్?"

"ఏముంది వాడు మాట్లాడేవాటికి అసలు అర్థమే లేదు"

చిత్రం—ఎ సత్యం (హైదరాబాదు)

ముత్తుసామి తన యజమాని దగ్గరకు వెళ్ళి మళ్ళీ పని ఇప్పించమని వేడుకున్నాడు.

"పరిస్థితులు తారుమారుగా ఉన్నాయి, కనక నీకిప్పుడు పనీ ఇవ్వలేను" అని యజ మాని పొమ్మన్నాడు. ఆనాటినుంచీ ముత్తు సామి పనికోసం మద్రాసులో తిరగని చోటు లేదు. ఆ దురవస్థలో కుటుంబాన్ని నడప డానికి ఆమనిషిపడ్డ పాట్లు భగవంతుడికే ఎరుక!

ఒకనాటి సాయంకాలం ఎక్కే గుమ్మం, దిగే గుమ్మంగా పనికోసం తిరిగి, "లేదు", "పో" అనిపించుకున్న ముత్తుసామి కాళ్ళీడ్చు కుంటూ కొంపకు చేరాడు.

పెద్ద కూతురు మసిబొగ్గు, బంగారు బొమ్మను ఎత్తుకొని వచ్చి "నాయనా! ఈ పాప్పంతా చెల్లి ఎంత చక్కగా నవ్వుతా ఉందనుకున్నావు! ఇంద" అని చేతికి ఇవ్వ బోయింది. "ఛీ! ఛీ! దీన్ని నేలమీద విసి రెయ్యి" అంటూ మండిపడ్డాడు కన్నతండ్రి ముత్తుసామి.

అప్పులు తెగపెరిగి పోతున్నాయి. పైసా రాబడిలేదు. ఇంట్లో పెద్దమ్మ తాండవం మితి మీరి పోతూంది. ఈ అవస్థలో "ఫ్యాన్ నౌకరీ ఇస్తాము, రావలసింది" అని ఒక కంపెనీ నుంచి ముత్తుసామికి కబురు వచ్చింది. బయలు దేరాడు ముత్తుసామి.

బంగారు బొమ్మ గుక్కపెట్టి ఏడవడం మొదలుపెట్టింది. కమలవేణికి కళ్ళవెంబడి నీళ్ళు తిరిగాయి. భర్తను చూసి, "మామా, ఈ శనికి ఏమిటో ఒళ్ళు బాగున్నట్టు లేదు. ఒకటే ఏడుపు. ఆసుపత్రికి పోదామను కుంటున్నాను" అన్నది.

చేసేదిలేక భార్యనూ, పిల్లనూ ఆసుపత్రికి తీసుకువెళ్ళి అక్కడినుంచి తను రమ్మన్న కంపెనీకి వెళ్ళాడు ముత్తుసామి. "అనుకున్న వేళకు అరగంట ఆలస్యంగా వచ్చావు. నీకు పని ఇవ్వడం లాయకే కాదు, పో" అన్నాడు కంపెనీ యజమాని.

పరమచిరాకుతో ఇంటికి వచ్చిన ముత్తు సామికి, బంగారుబొమ్మను చూడగానే పీకపిసికి వేయాలన్నంతకోపం వచ్చింది. "చేతికివచ్చే ఫ్యాన్ నౌకరీ పోవడానికి ఈ శనే కారణం" అని కళ్ళవెంట నిప్పులు రువ్వుతూ చూశాడు. అతని ముఖంమీద ఆవేశాన్ని అణచుకున్నాడు. 'వెళ్ళిన పని కాయా, పండా?' అనేది— భర్త ముఖం చూడగానే కమలవేణి ఇట్టే తెలుసు కున్నది.

ఆనాటిరాత్రి ముత్తుసామి మేనత్త, ఉన్నది ఉన్నట్టుగా గుక్కెడు ప్రాణం వదిలేసింది. చేతిలో చిల్లిగవ్వలేదు. ఏం చేస్తాడు, ముత్తు సామి? అని ఇరుగుపొరుగువాళ్ళు చేయూత ఇచ్చారు. దానితో మేనత్త సంస్కారం ఎలాగో గడిచింది. ఇక ఏ నౌకరీకి, ఎక్కడికీ

## ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్


లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్, దొంగలు క్రూరమృగములనుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటు గలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు నిప్పు రవ్వలు మిమ్మును కాపాడును. ధర: 50 షాట్లుగల నెం. 33 రు. 13/50 జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు. 3/50. అదనపు షాట్లు 100 కి రు. 5—.




**M.S. RAJ & CO. (APW-P),**
**Post Box No. 1494, DELHI-6.**



# ఆస్ప్రో
# హై ప్రెషర్
# హైడ్రాలిక్ వాషర్



ఆటోమొబైల్ సర్వీస్ స్టేషనులు, మోటార్ బండ్ల యజమానులకు, రవాణా పనుల కంట్రాక్టర్లకు మరియు తేయాకు కర్మాగారములకు, సి. టి. సి. యంత్రములను ఫర్మెంటింగ్ గదులను శుభ్రపరచుటకు ఉపయోగమైనది.

**తయారుచేయువారు:**

అమెరికన్ స్ప్రింగ్ & ప్రెస్సింగ్
వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్,
మలాడ్, బొంబే—64.

ఆంధ్రకు ఏజెంట్లు:
శ్రీరామా కార్పొరేషన్,

పి. బి. నెం: 31, రాజమండ్రి || పి. బి. నెం. 303, విజయవాడ—2

SUVARNA


# బంగారు బొమ్మ

వెళ్ళి, ఎవళ్ళకాళ్ళు పట్టుకోవడం! ఏమీ తోచక దిగ్భ్రమగా కూర్చున్నాడు ముత్తుసామి.

* * *

ఆనాటి ఉదయం తొమ్మిది గంటలవేళ ఉద్యోగాన్వేషణకు ముత్తుసామి వెళ్ళిపోయాడు. బంగారు బొమ్మకు పాలిస్తూంది కమలవేణి. బంగారు బొమ్మ పాలుతాగుతూ, తాగుతూ తల్లిని చూస్తూ, చిరునవ్వులు నవ్వుతూంది. ఎదురింటి అంజని ఆత్రుతగా లోపలికి వచ్చి నవ్వు మొగంతో "కమలవేణీ! శుభవార్త!" అని ఒడిలో ఉన్న పాపను అమాంతం చంక నెత్తుకొని, "నాతోరా, మా ఇంటికి. విషయం చెబుతా" అంటూ కమలవేణి చెయ్యపట్టుకుని లాక్కొని వెళ్ళింది. ఏమిటో, అర్థం కాలేదు కమలవేణికి. అలాగే వెళ్ళింది.

అంజని ఇంటిముందు ఒక పెద్ద కొత్త కారు ఉంది. లోపలికి వెళ్ళగానే అంజని, పెద్ద మేజామీద బంగారు బొమ్మను పడుకోబెట్టి "అన్నా! నేను చెప్పిన పాప ఇదే. ఈమె ఈ పాప తల్లి" అని పక్కగా నిల్చుంది. సోఫాలో అంజని అన్న, అతని పక్కన సూటు, బూటు వేసుకున్న ఒక ఆయన ఉన్నారు. బంగారు బొమ్మను చూసి ఆయన ఆశ్చర్యపడి "అద్భుతం! ఈలాటి పాపకోసమే నేను ఆరు నెలలనుంచీ వెతుకుతున్నాను. ఇన్నాళ్ళకి నా కోరిక తీరింది" అని సంతోషం వెల్లడించాడు.

అంజని అన్న కమలవేణిని చూసి, "అమ్మా! వీరు సుప్రసిద్ధ సినిమా డైరెక్టర్ కామత్ గారు. ఒక కొత్త చిత్రాన్ని తియ్యడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఆ చిత్రంలో ముఖ్యభాగం ఒక అందమైన పాపకు సంబంధించి ఉంటుంది. అందమైన పాపలు ఎందరో ఉన్నారు, దొరకకపోలేదు. కాని వారనుకొన్న లక్షణాలుగల పాప దొరకక, చిత్రం తీయడం జాప్యం అవుతూంది. ఇప్పటికి వారికోరికనెరవేరినట్టుంది. మీ పాప వారికి నచ్చింది. వారి ముఖమే చెబుతూంది. ఒక వారం రోజులు మీ పాపను వారి స్టూడియోకు తీసుకు వెళ్తూ ఉండాలి. కారు పంపుతుంటారు. నువ్వు పాపను తీసుకు వెళ్తూ ఉండు. నీ భర్తతో ఈ విషయం మాట్లాడి సాయంకాలంలోపల నాకు చెప్పు" అన్నాడు.

వెంటనే, డైరెక్టరు, "అవునమ్మా! మీ కుటుంబ పరిస్థితి వీరు నాకు చెప్పారు. మీరీ ఏర్పాటుకు సమ్మతిస్తారను కుంటున్నాను. ప్రతిఫలంగా పదివేల రూపాయల వరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు ఒప్పుకొన్న వెంటనే అడ్వాన్సుగా రెండు వేల రూపాయలిస్తాను. మీ పాపకు సంబంధించిన కథా భాగం చిత్రించడం పూర్తికాగానే మిగలా సొమ్ము ఇచ్చివేస్తాను" అన్నాడు.

కమలవేణి ఇంటికి ఎలా వచ్చిందో తెలియదు. 'పది వేల రూపాయలు! పదివేల రూపాయలు! ఆరునెల్ల ముక్కుపచ్చలారని నా బంగారు బొమ్మకి ఆదాయం పది వేల రూపాయలు! భగవంతుడా! ఇది కలా నిజమా?'

బంగారుబొమ్మ నవ్వుతూ తల్లిని చూసింది. 'అమ్మా! నువ్వూ,నాన్నా నన్ను అసహ్యించుకుంటున్నారే! శని అంటున్నారే! ఇప్పుడు చూడు, నావల్ల మీకెంత అదృష్టమో' అని హెచ్చరిస్తున్నట్టుంది ఆ బోసినవ్వు.

సమాచారం విన్న ముత్తుసామి సంతోషంతోఎగిరి గంతేశాడు. బంగారు బొమ్మనెత్తుకుని పాప బుగ్గలమీద ముద్దుల వర్షం కురిపించాడు. "నా బంగారు తల్లీ" అని, ఆప్యాయంగా చూశాడు. "నిన్ను నేను అసహ్యించుకొన్నాను, నాచిట్టితల్లీ! దుష్టుణ్ణి" అని కళ్ళవెంట నీరు కార్చాడు.

ఒప్పందం అయింది. రెండు వేల రూపాయలూ అడ్వాన్సుగావచ్చి ముత్తుసామి చేతిలో పడ్డాయి. ప్రతిదినమూ బ్రహ్మాండమైన కారు బంగారు బొమ్మనూ, కమలవేణినీ స్టూడియోకు తీసుకుపోయి తీసుకు వస్తూంది. ఆ సమయంలో కమలవేణి ఆనందానుభూతికి హద్దూ, పద్దూ లేదు. ఆ పాపకు సంబంధించిన భాగం, వారంలోపల చిత్రీకరించడం అయిపోయింది. ఆ భాగాన్ని కమలవేణికీ, ముత్తుసామికీ చూపించారు డైరెక్టరుగారు. తల్లిదండ్రులు మురిసి ముగ్ధులయ్యారు. డైరెక్టర్ కామత్ "ఈ చిత్రానికి 'బంగారు బొమ్మ' అని పేరు పెడుతున్నా"నన్నాడు.

ఆనాటి పొద్దుట ముత్తుసామిని డైరెక్టరు కామత్ ఆఫీసుకు రమ్మన్నారు. మిగతా ఎనిమిది వేలేకాక, ఇంకో వెయ్యిరూపాయలుపారితోషికంగా—వెరసి తొమ్మిదివేలకు చెక్కు వ్రాసి ఇచ్చారు. తమ కారులోనే ఇంటికి పంపారు. ముత్తుసామి కారు దిగి, మహానందంగా చెక్కును చూస్తూ ఇంటిలోకి వెళ్ళాడు. భర్తను చూసీ చూడగానే కమలవేణి గొల్లుమంది. పిల్లలందరూ తల్లి ఒడిలో ఉన్న చిన్న చెల్లాయిని బిత్తుకు బిత్తుకు మని చూస్తూ బిక్కచచ్చి ఉన్నారు.

"ఏమిటే? బంగారు బొమ్మకి ఏమయింది" అని ఆవేగంగా అడిగాడు ముత్తుసామి.

"ఏమి చెప్పేది?" ఒక్క ఓరచూపు చూసింది. "అయ్యో" అని కమలవేణి అంటూ ఉండగా ముత్తుసామి బంగారు బొమ్మను తాకి చూశాడు. చేతిలో ఉన్న తొమ్మిదివేల రూపాయల చెక్కు బంగారు బొమ్మ పక్కనే పడింది.

పదకొండువేల రూపాయలు సంపాదించి తలిదండ్రులను పేదరికంలో నుంచి తప్పించిన ఆరు నెలల చిన్నారి బంగారు బొమ్మ, ఆకస్మికంగా తల్లి ఒడిలోనే చల్లబడి పోయింది! ★